క్లుప్తంగా

ఇంటి పన్నులు వసూలు చేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపల్ కమిషనర్ వేణు సూచించారు. శుక్రవారం చైర్మన్ జైపాల్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డు బిల్ కలెక్టర్‌లు తమ పరిధిలో బిల్లులు వసూలు చేయాలని.. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే



మేడారంలో మొక్కులు చెల్లించుకుంటున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అతి పెద్ద గిరిజన జాతర సమ్మక్క సారక్క మేడారం జాతరను శుక్రవారం సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బంగారం (బెల్లం) సమర్పించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బీమా చెక్కు అందజేత

పెనుబల్లి: మండలంలోని కొత్తకారాయిగూడెంకు చెందిన కొమెరబోయిన పూర్ణచందర్‌రావు కొంత కాలం క్రితం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఆయనకు బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో.. మంజూరైన బీమా చెక్కును మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందించారు. పూర్ణచందర్‌రావు భార్య నందిని పేరుతో మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, నాయకులు చెక్కిలాల లక్ష్మణరావు, దొడ్డపనేని శ్రీదేవి, పోతురాజు వెంకటకృష్ణారావు, కొప్పుల గోవిందరావు, కర్నాటి భద్రారెడ్డి, రాధాకృష్ణ పాల్గొనారు.

ఓటు హక్కు నమోదుకు మరో అవకాశం



మాట్లాడుతున్న ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి

సత్తుపల్లిరూరల్: కేంద్ర ఎన్నికల సంఘం రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించిందని కల్లూరు ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో సవరణలు చేసుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు యోగేశ్వరరావు, సాంబశివుడు, ప్రతాప్, రాజు, డీటీ సుధీర్, ఆర్‌ఐలు నరేష్, జానిమీయ, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

మధిరరూరల్: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కోనా జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న వినాయకుడి గుడి వద్ద రిటైర్డ్ ఎస్‌ఎస్‌సీ ఉద్యోగి తుమ్మలపల్లి పుల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె, అల్లుడు పాగి పార్వతి, బాలస్వామి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదల ఆకలి తీర్చేందుకు సాయమందించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహా సభలను జయప్రదం చేయండి

కల్లూరు: మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో జరిగే మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు ఏ.వెంకన్న అన్నారు. శుక్రవారం ఆ పార్టీ నాయకులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 3వ తేదీన బహిరంగ సభ, 4, 5 తేదీల్లో ప్రతినిధుల సభలు జరుగుతాయన్నారు. ఈ సభలకు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. నాయకులు ఎస్ మంగన్న, హమాలీ సంఘం నాయకుడు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పరిమిత స్లాట్లు.. దివ్యాంగుల పాట్లు

రోజంతా పడిగాపులు



పెనుబల్లి మీసేవా కేంద్రం వద్ద..



సత్తుపల్లిలోని మీసేవా కేంద్రం వద్ద కిక్కిరిసిన దివ్యాంగులు

సత్తుపల్లిటౌన్/పెనుబల్లి: మీసేవా కేంద్రం తెరవక ముందే సదరం స్లాట్స్ బుకింగ్ కోసం దివ్యాంగుల నిరీక్షించినా.. ఆశలు అడియాశలయ్యాయి. సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మండలాలకు శుక్రవారం ఉదయం 11 గంటల స్లాట్ బుకింగ్ సమయాన్ని అధికారులు ముందుగా ప్రకటించారు. దీంతో మీ సేవా కేంద్రాలకు ఉదయం నుంచే దివ్యాంగులు చేరుకొని పడిగాపులు కాశారు. ఉదయం 11.20 గంటలకు స్లాట్ ప్రారంభమై కొద్ది నిమిషాలకే వెబ్‌సైట్ ముగిసింది. ఒక్కో మీ సేవా కేంద్రంలో ఇద్దరు, ముగ్గురికే బుకింగ్ అయ్యాయి. ఆ తర్వాత వెబ్‌సైట్ క్లోజ్ అని రావటంతో దివ్యాంగులు నిరాశగా వెనుతిరగాల్సి వచ్చింది. పరిమితంగా స్లాట్స్ కేటాయించటం వల్ల సత్తుపల్లి నియోజకవర్గంలోని ఎంతో మంది దివ్యాం గులు స్లాట్ బుకింగ్ కాకపోవటంతో దిగాలు చెందారు. ఈ నెల 27వ తేదీన ఖమ్మంలో జరిగే సదరం శిబిరాని హాజరు కావాలంటే ముందుగా మీ సేవా కేంద్రంలో ఈ స్లాట్ బుకింగ్ తప్పనిసరి. పక్షవాతంతో ఉన్న రోగులు నానా అవస్థలు పడుతూ మీ సేవా కేంద్రాలకు వచ్చినప్పటికీ స్లాట్స్ లేకపోవటంతో నానా పాట్లు పడుతూ ఇంటి మొఖం పట్టాల్సి వచ్చింది. సదరం స్లాట్స్ పెంచి దివ్యాంగులకు స్లాట్ బుకింగ్ సదుపాయం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా పెనుబల్లి మండల కేంద్రంలో 2 మీసేవా కేంద్రాలు ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని.. కావున మరో రెండు మీసేవా కేంద్రాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



మాట్లాడుతున్న 6వ అదనపు జిల్లా జడ్జి వెంపటి అపర్ణ

సత్తుపల్లిటౌన్: కక్షిదారులకు లోక్‌అదాలత్‌తో సత్వర న్యాయం లభిస్తుందని 6వ అదనపు జిల్లా జడ్జి వెంపటి అపర్ణ అన్నారు. సత్తుపల్లి కోర్టు ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం పోలీస్ అధికారులు, న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్చి 9వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలన్నారు. ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్‌జడ్జి పి.అరుణకుమారి, జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె ఆయేషాసరీన్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య, ఏసీ బోయినపల్లి రవికుమార్, ఏసీపీ ఎ.రఘు, సీఐ వెంకటేశం, ఎస్‌ఐలు షాకీర్, వెంకటేష్, బార్ అధ్యక్షుడు శ్రీనివాస్, న్యాయవాదులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదవాలి



మాట్లాడుతున్న ఎస్సై శంకరరావు

కొణిజర్ల: విద్యార్థులు పాఠశాల దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కొణిజర్ల ఎస్సై జక్కుల శంకరరావు అన్నారు. శుక్రవారం పల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్య, విలువలు, ఉన్నత జీవితం అనే అంశంపై ప్రధానోపాధ్యాయురాలు కె.సుజాత అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పాఠశాల దశలోనే విద్యార్థులపై చెడు ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కష్ట పడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం షీటీమ్ సభ్యులు రాజు, యశోదలు సైబర్ సెక్యూరిటీ, సైబర్ నేరాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు అందించారు. కార్యక్రమంలో మోటివేటల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్, యోగా గురువు రామన ఝాన్సీ, ఉపాధ్యాయులు భార్గవి, శ్రీనివాసరావు, గుల్జార్ బేగం, డీవీఎస్ రావు, అచ్యుత్, రవికుమార్, అజీమ్, ఉష తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాలలో..

మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సెమినార్‌లో టాస్క్ సీజీసీ కోఆర్డినేటర్ కె.దామోదర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. 5 ఈ క్యాంపయిన్ ప్రొఫైల్ ఫౌండర్ నాగరాజు విద్యార్థినులకు పలు విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.మానస, సీజీసీ సభ్యులు ఉమ, ధరణి, సారిక, స్నేహిత, అనురాధ, రాంబాబు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వరిలో రక్షణ చర్యలు చేపట్టాలి



పంటలను పరిశీలిస్తున్న ఏఓ ఉమా మహేశ్వరరెడ్డి

కారేపల్లి: మండలంలోని కోటిలింగాల కట్టు కింద సాగుచేస్తున్న వరిసాగుకు కాండంతొలుచు ఉధృతిపై మండల వ్యవసాయశాఖాధికారి కె.ఉమామహేశ్వరరెడ్డి రైతులకు సూచనలు చేశారు. శుక్రవారం వరిపంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. వరిలో కాండం తొలుచుపురుగు ఆశించి, వరిదుబ్బులు పిలకలు, ఆకులు ఎండిపోయి సులువుగా ఊడి వస్తున్నాయన్నారు. రైతులు పురుగు నివారణకు కార్‌టాప్ హైడ్రోక్లోరైడ్ పొడరును ఎకరాకు 400గ్రాముల చొప్పున 200లీటర్ల నీటిలో కలిపి, పదిరోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. వరిలో జింకులోపంతో ఆకులు ఇటుకరంగు మచ్చలు తుప్పురంగు మచ్చలు ఏర్పాడ్డాయన్నారు. దాని నివారణకు ఎకరాకు జింక్ సల్ఫేట్ 200గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి, పిచికారీ చేసుకోవాలన్నారు. ఏఓ వెంట ఏఈఓ ప్రమీల, రైతులు ఉన్నారు.

ఎమ్మార్పీకే విక్రయించాలి

ఏన్కూరు: ఎరువులు, పురుగుమందులు ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని వ్యవసాయాధికారి నర్సింహారావు కోరారు. స్థానిక రైతువేదికలో పురుగుమందు దుకాణాల డీలర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లు తమ దుకాణం ఎదుట బోర్‌నెంబర్ కనపడే విధంగా రాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు లహరి, డీలర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

సత్తుపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును భోజన కార్మికులు కోరారు. శుక్రవారం కొత్తగూడెంలో సత్తుపల్లికి చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యాన ఎమ్మెల్యే కూనంనేని కలిసి వినతిపత్రం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి బుచ్చాలు, రాజమ్మ, వెంకటేశ్వరరావు, రంజాన్‌బీ, అప్పారావు, నిర్మల, కోటయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన



ఎర్రుపాలెం: రామన్నపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శిరీష

చింతకాని/ఎర్రుపాలెం: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ కోపూరి పూర్ణయ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.25 లక్షల వ్యయంతో గ్రామంలో సీసీ రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎర్రుపాలెంలోని జమలాపురం, రామన్నపాలెం గ్రామాల్లో రూ.10 లక్షల ఈజీఎస్ నిధులతో నిర్వహించే సీసీ రోడ్లకు ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి భట్టి చేస్తున్న కృషిని అభినందించారు. సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు, నాయకులు బ్రహ్మచారి, రామారావు, కడియం శ్రీనివాసరావు, నందిగం సందీప్, గుడేటి బాబురావు, యన్నం పిచ్చిరెడ్డి, బందారు నరసింహ రావు, శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, షేక్ జానీ బాషా, దేవరకొండ రాజీవ్‌గాంధీ, బాణావత్ శ్రీను, సగ్గుర్తి వెంకటనారాయణ, తలపురెడ్డి వెంకట్రామిరెడ్డి, నన్నపనేని రామారావు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, బాబురావు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

భట్టిని సన్మానించిన న్యాయవాదులు



మధిర: మధిరలో కోర్టు భవన నిర్మాణాలకు రూ.24 కోట్ల నిధులు మంజూరు చేయించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను శుక్రవారం బార్ అసోసియేషన్ ప్రతినిధులు సన్మానించారు. హైదరాబాద్ సచివాలయంలో భట్టిని కోర్టు భవనాల కమిటీ చైర్మన్ కట్టా పూర్ణచందర్ రావు, బార్ అధ్యక్షుడు పుల్లారావుతో పాటు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నెల్లూరు రవి తదితరులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించాక భవన నిర్మాణం పూర్తయ్యే వరకు సమీకృత మార్కెట్‌లో తాత్కాలికంగా కోర్టు నిర్వహణకు అనుమతులు ఇప్పించాలని కోరారు. అలాగే, కోర్టు ప్రాంగణంలో ఉన్న సబ్ జైలును మరో చోటకు తరలించడానికి తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ/ఎర్రుపాలెం: అన్నారుగూడెం ఫీడర్‌లో శనివారం విద్యుత్ సరఫరా బంద్ చేయనున్నట్లు తల్లాడ ఏఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్నారుగూడెం ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని ఆయన పేర్కొన్నారు. దీంతో అన్నారుగూడెం, గోపాటపేట, నరసింహారావుపేట, లక్ష్మీనగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించలని కోరారు.

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈఈ ఆర్.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు.

ఠాగూర్‌లో ఘనంగా వీడ్కోలు సభ

వైరా: వైరా ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్‌లు మాట్లాడారు. గత విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, సామాజిక సేవా కార్యక్రమాల్లో పతకాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ట్రస్మా ఉపాధ్యక్షుడు కె.ఉమాశంకర్, మోటివేటర్ తాటిపల్లి సుధీర్, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎస్‌ఎస్‌ఎస్ పీఓ లింగరావు, అధ్యాపకులు మజీద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చింతకాని: మండలంలోని లచ్చగూడెం గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ముదిగొండ మండలం గంధసిరి మున్నేరు నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండడంతో ట్రాక్టర్‌ను సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

ముగిసిన కరాటే శిక్షణ

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్ హైస్కూల్‌లో బాలికలకు ఆత్మరక్షణ కోసం నిర్వహించిన కరాటే శిక్షణ శుక్రవారం ముగిసింది. ఈ శిక్షణలో ప్రతిభ చూపిన పదిమంది బాలికలకు హెచ్‌ఎం వీర్ల సరోజిని బహుమతులు అందించి అభినందించారు. 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 75 మంది శిక్షణ పొందగా జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని నడ్డి శైలజ శిక్షకురాలిగా వ్యవహరించారు. కరాటే మాస్టర్ పిచ్చయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్తుపల్లి అభివృద్ధి నా బాధ్యత



జవహర్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిని బాధ్యతగా చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని 5, 7, 12, 13వ వార్డులలో డీఎంఎఫ్‌టీ, టీయూఎఫ్‌ఐడీసీ నిధులు రూ.5.37 కోట్లు, రేజర్లలో రూ.3.5 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులను చేపడుతుంటే ప్రోత్సహించండి.. విమర్శించవద్దు.. ఏమైనా లోటుపాట్లు ఉంటే నా దృష్టికి తేవాలన్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తి అయిన తర్వాత మిగిలిన పనులు వచ్చే నిధులతో చేపడతామన్నారు. మీకు ఏ అవసరం వచ్చినా దయానంద్ చెప్పినట్టు మా ఇంటి తలుపులు మీ కోసం ఎల్లప్పుడు తెరిచే ఉంటాయన్నారు. రేజర్ల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని.. ఏ నిధుల వచ్చినా మొదటి ప్రాధాన్యతగా చేపడతామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మట్టా దయానంద్, ఎంపీపీ దొడ్డా హైమావతి, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, ఎంపీడీఓ జి.నాగేశ్వరరావు, కమిషనర్ మందా రవిబాబు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఎండి కమల్‌పాషా, ఉడతనేని అప్పారావు, మొుండెద్దు కృష్ణారెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, సరోజిని పాల్గొన్నారు.

కోటిలింగాల వాగును పరిశీలించిన జీఎం



కోటిలింగాల రహదారిని పరిశీలిస్తున్న సింగరేణి జీఎం

కారేపల్లి: మండలంలోని కోటిలింగాల పుణ్యక్షేత్రం రహదారి, వాగుపై బ్రిడ్జి లేక భక్తులతో పాటు ఆ ప్రాంత రైతులు అవస్థలు పడుతున్నారు. కోటిలింగాల ఆలయం వద్ద శివరాత్రి పర్వదినసం సందర్భంగా ఐదురోజులపాటు పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది. ఈ జాతరకు కారేపల్లి, కామేపల్లి మండల ప్రజలు ఆలయానికి రావడానికి కోటిలింగాల కట్టు వాగు దాటి రావాల్సి ఉంది. దీంతో అనేక ప్రమాదాలు జరిగి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటుగా సింగరేణి జీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన జీఎం శుక్రవారం కోటిలింగాల వాగును పరిశీలించి.. బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి అంగీకరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ ఎస్‌ఈ రవికుమార్, అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వీరప్రతాప్ (టోని), మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు భద్రునాయక్, వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కూపన్లు మంజూరు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ పూర్ణయ్య

చింతకాని: సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు కూపన్లు మంజూరు చేయాలని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో శుక్రవారం నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి కృషితో రూ.2 కోట్ల ఈజీఎస్ నిధులతో మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందని. దీనికొరకు ఇసుక సరఫరా చేయడానికి అధికారులు కూపన్లు ఇవ్వకపోవడంతో నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ రామయ్య, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎస్సై నాగుల్‌మీరా, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

వైరా: మండలంలోని పెద్దగోపతిలో శుక్రవారం హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ డీఆర్‌పీ యు శివయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెచ్‌ఐవీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఆరు నెలలకోసారి తప్పనిసరిగా హెచ్‌ఐవీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎవరికైనా హెచ్‌ఐవీ నిర్ధారణ అయితే భయపడాల్సిన పనిలేదన్నారు.

ఖమ్మం ఏఆర్‌టీ సెంటర్‌లో ఉచితంగా మందులు ఇస్తారని.. దీంతో జీవితకాలాన్ని పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

తల్లాడ: జిల్లా సీపీ ఆదేశాల మేరకు ఆటో మరియు టాటా ఏసీ వాహన డ్రైవర్లు నిబంధనలు పాటించాలని తల్లాడ ఎస్సై బి.కొండల్‌రావు అన్నారు. తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఆటో, వ్యాన్ ఏ విధమైన వాహనమైన అన్ని పత్రాలతో పాటుగా సరైన కండీషన్‌లో ఉండాలన్నారు. అదే విధంగా లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర ప్రతాలన్నీ కలిగి ఉండాలన్నారు. జనాన్ని పరిమితికి మించి ఆటోల్లో ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

వితరణల వెల్లువ..

వలస కూలీలకు దుప్పట్లు, రగ్గులు..

తల్లాడ: మండలంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన వలస కూలీలకు దుప్పట్లు, రగ్గులు వితరణగా అందించారు. శుక్రవారం మండలంలో మిర్చితోటలో పనిచేస్తున్న 50 మంది వలస కూలీలకు లయన్ ఎంజీఎం ధశరధ్ దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ కర్నాటి లక్ష్మారెడ్డి, లయన్స్‌క్లబ్ తల్లాడ అధ్యక్షుడు వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, చిన్న క్రిష్టారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యావసర వస్తువులు..

ఏన్కూరు: మండలంలోని కొత్తమేడిపల్లి గిరిజనులకు బ్రదర్ కేవీ ఇశ్రాయేలు ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. 60 కుటుంబాలకు 10 క్వింటాళ్ల బియ్యం, ఆయిల్‌ప్యాకెట్లు, దుప్పట్లు, చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో పాము తిమోతి, గోల్లమండల దేవసహాయం, కోమ్ముబాబురావు, బంకస్వామి, నర్సారావు, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఎస్‌జేకేఎం జూనియర్ కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి వితరణ చేశారు. వీటిని శుక్రవారం పాఠశాల ఆవరణలో ఎంఈఓ వై.ప్రభాకర్‌రావు చేతుల మీదుగా అందించేశారు. జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం జీవీఎస్ రాజు, కేజీబీవీ సూపరింటెండెంట్ కె.సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'బీజేపీ రథయాత్ర'ను జయప్రదం చేయండి



వైరా: మాట్లాడుతున్న ప్రభారి రుక్మారావు



సత్తుపల్లి: మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

వైరా/కొణిజర్ల/ఏన్కూరు: ఈ నెల 26 న వైరా నియోజకవర్గంలోకి ప్రవేశిస్తున్న బీజేపీ విజయ సంకల్ప యాత్రలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీజేపీ వైరానియోజకవర్గ ఇన్‌చార్జ్ (ప్రభారి) రంగరాజు రుక్మారావు పిలుపునిచ్చారు. శుక్రవారం వైరా, కొణిజర్లలోని తనికెళ్ల, ఏన్కూరులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసగించారు. కేంద్రంలో 3వ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మోదీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి శ్రీరామరక్ష అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొవ్వూరి నాగేశ్వరరావు, వైరా అసెంబ్లీ కన్వీనర్ కోటేశ్వరరావు, ఏలే భద్రయ్య, వెంకటకృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్, రామారావు, కోటిరెడ్డి, మింటు సింగ్, రాంబాబు, సుధాకర్, కుమార్ నాయక్, జనార్ధన్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, నాగార్జున కోటేశ్వరరావు, రమేష్, కోవ్వూరి నాగేశ్వరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ..

సత్తుపల్లి/వేంసూరు/పెనుబల్లి: లోక్‌సభ ఎన్నికల శంఖారావానికి బీజేపీ సిద్ధమైంది. కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి రావాలని ఈ నెల 25 నుంచి భద్రాచలం నుంచి ములుగు వరకు యాత్ర సాగుతుందని రథయాత్ర ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సత్తుపల్లిలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదే విధంగా వేంసూరు, పెనుబల్లిలో యాత్ర పోస్టర్లు ఆవిష్కరించారు. వేంసూరులో నియోజకవ్గం బీజేపీ విజయ సంకల్పయాత్ర ప్రబవారి తిరుపతిరెడ్డి, వేంసూరు మండలశాఖ అధ్యక్షుడు పర్సా రాంబాబుల ఆధ్వర్యంలో తుమ్మూరు చంద్రమోహ్‌రెడ్డి గృహం వద్ద నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు పోస్టర్లను ఆవిష్కరించారు. అదే విధంగా పెనుబల్లిలోని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బొర్రా నరసింహారావు గృహంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు వినోద్‌రావు తాండ్ర, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి మిత్రా, ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, పాల నాగ సురేంద్రరెడ్డి, రఘునాథరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, అప్పారావు, ఢ్డపనేని కృష్ణయ్య, విజయ సంకల్పయాత్ర ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి, కార్యదర్శి రాము, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మహేష్, వినోద్‌రావు తాండ్ర, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ వీరంరాజు, జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కిరణ్ పాల్గొన్నారు.